అమెరికనిజం

Political Philosophy

రాణి శివ శంకర శర్మ

అమెరికనిజం

Political Philosophy

రాణి శివ శంకర శర్మ

జో ప్రచురణలు

కొరిటెపాడు, గుంటూరు

రాణి శివ శంకర శర్మ : దిలాస్ట్ బ్రాహ్మిణ్ గ్రంథం ద్వారా తెలుగు బౌద్ధిక రంగంలో సంచలనం సృష్టించిన రచయిత. ఆధునిక నాగరికత, సమాజం, రాజకీయాలను భారతీయ తాత్విక దృక్కోణంతో సునిశితంగా విశ్లేషించిన ఉదాత్త గ్రంథం దిలాస్ట్ బ్రాహ్మిణ్. ఈ గ్రంథం ఇంగ్లీషు, కన్నడ భాషలలోకి అనువదించబడింది. ఈ గ్రంథం ఆధారంగానే హిందూత్వ అనే నృత్య రూపకాన్ని కూడా రచించి ప్రదర్శింపజేశారు. ఆయన రచించిన వ్యాసాలూ, కథలూ, కవితలూ వివిధ తెలుగు దిన, వార పత్రికలలోను, సంకలనాలలోను ప్రచురితమయ్యాయి.

విప్లవ రచయితల సంఘంతోనూ, దళితవాదులతోనూ చిరకాలంగా సంబంధం కలిగిన ఈ రచయిత ఆ సిద్ధాంతాలను కూడా భారతీయ తాత్విక దృష్టితో పునర్మూల్యాంకనం చేశారు. గ్రహాంతరవాసి, పురాణవేదం ఇతర ప్రధాన రచనలు. తాత్వికుడు, కవి, రచయిత, విమర్శకుడైన రాణి శివ శంకర శర్మ రచించిన విలక్షణ గ్రంథం ఇది.

© Writer

First Edition : July 2011

For Print Book Copies :
AMERICANISM
by Rai Siva Sankara Sarma
Cell : 73966 66942
ranisivasankara@gmail.com

This book is digitized and brought to you by KINIGE

© Author
© Rani Siva Sanaka Sarma
This digital book is published by -
కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

ఆదిత్య హృదయం

ప్రకృతికి తనదైన గమనం వుంటుంది. అయితే అది ప్రయోజనం కోసం కాకుండా గమనం కోసం గమనం. దానికి ఒక ప్రయోజనాన్ని ఊహించి తదనుగుణంగా జీవన విధానాన్ని నిర్దేశించుకోవడంలో ప్రాచ్యులకూ, పాశ్చాత్యులకూ పూర్తిగా విరుద్ధమైన తాత్వికతలేర్పడ్డాయి. అనేకంలో తాను అనామకంగా ఉంటూ తనలో అనేకాన్ని ప్రదర్శించగల విశ్వరూపాన్ని ప్రాచ్యులు ముఖ్యంగా భారతీయులు తమ తాత్వికతగా బోధించారు. ఇది ప్రకృతి పురుషుల సంయోగం. సరిగ్గా దీనికి విరుద్ధంగా ప్రకృతిని జయించి మనిషి ఆధిపత్యాన్ని స్థాపించే తాత్వికతను పాశ్చాత్యులు ఆచరించారు. ఇది ప్రకృతి పురుషుల వియోగం.

భారతీయుల తాత్వికత సామాజిక అసమానతల చట్రంలోకి నెట్టబడి ఆచరణనుంచి దూరమైపోయింది. బహుళత్వాన్ని ఏకంగా ఆరాధించాల్సినచోట బహుళం బహుళంగా మిగిలి ఆధిపత్యపోరుకు దారితీసిన సామాజిక వాస్తవం ఇక్కడి తాత్విక ఆలోచనను మింగేసింది.

పాశ్చాత్యుల తాత్వికత యంత్రాన్ని సృష్టించి, యాంత్రికంగా ప్రపంచాన్ని మార్చేసింది. దీని పరిణామం మానవ మనుగడకే ముప్పుగా పరిణమించింది. మరెంతో కాలం భూమి మానవ మనుగడకు ఆలంబన కాబోదన్నది అత్యంత విషాదంతో కూడిన నిజం.

పాశ్చాత్యుల తాత్వికతకు చరమస్థాయి అమెరికనిజం. దాని దుష్ఫలితాన్ని, విషఫలాల్ని నేడు మానవాళి కళ్ళుమూసుకు మింగుతోంది. ఇప్పటికైనా ఉనికిని కాపాడుకునేందుకు విశ్వంలో అత్యంత సౌందర్యరాశియైన, ప్రేమ మూర్తియైన, గంధపూతయైన భూమిని దాని సంపూర్ణ పూర్వ రూపంలోకి తీసుకెళ్ళటం జీవుల లక్ష్యంకావాలి. అందుకు తాత్విక ఆలోచనల్లో పూర్తిగా మార్పు రావాలి. ఎందుకంటే సృష్టి భగవంతుడి తాత్వికలలోంచి అంటే జీవి తాత్వికతలోంచి మాత్రమే జన్మించింది.

అటువంటి ప్రాచ్య తాత్వికత మేఘాలలో ప్రభాకరుని వలె మరుగున పడిపోయింది. ఆ దివ్యకాంతిని సాక్షాత్కరింపజేసే ప్రయత్నమే అమెరికనిజం గ్రంథ లక్ష్యం.

పబ్లిషర్స్

విషయసూచిక

1. అ అమ్మ – ఆ ఆవు
2. స్వచ్ఛంద మరణం
3. దేవుడు సరే ... మానవుడూ మరణించాడు
4. రాముడు అదృశ్యమయ్యాడు
5. రామాయణ కల్పవృక్షం – మార్క్స్ విషవృక్షం
6. అమృతంలో దాగిన విషం
7. కోనసీమ వాల్మీకి
8. లౌక్యాభిరామాయణం
9. అర్థం – వ్యర్థం
10. అపజయోస్తు
11. అద్వైత ఆభాస
12. విశ్వరూపం – దృష్టిదోషం
13. దౌర్జన్యమే స్వేచ్ఛ
14. స్వేచ్ఛ విస్ఫోటనం
15. తత్వం కనబడుటలేదు
16. శత్రువు కావలెను
17. మూర్ఖత్వమే మీడియా
18. ప్రమాదకర బహుళత్వం
19. గుళ్ళూ – పబ్బులూ

20. వేగం – రోగం

21. నవ్వు అనారోగ్యకరం

22. అమ్మ ప్రేమలో అమెరికనిజం

23. ఫాసిస్టు నీతికన్న అవినీతి మేలు

24. బాబాల షాపింగ్‌మాల్

25. చైతన్యమే పెద్ద జబ్బు

26. ఫోబియాలు అమ్మబడును

27. యోగసూత్రం – మార్కెట్ మంత్రం

ఆ అమ్మ – ఆ ఆవు

నదీ ప్రవాహపు ఒరవడిలో శాఖల వలె జీవులు యాదృచ్ఛికంగా కలుస్తున్నారు, మళ్ళీ విడిపోతున్నారు అంటుంది రామాయణం.

యాదృచ్ఛిక అనుబంధాలు తీసుకువచ్చిన స్పందనల నుంచి యీ గ్రంథం ఆవిష్కృతమైంది. భావస్థిరములైన జన్మాంతర స్నేహాలు నేటి మైత్రికి మూలం.

కొందరు సహృదయులతో చిగురించిన స్నేహాలు, ఆ స్నేహితులు రేపిన ప్రశ్నల అలజడులు యీ గ్రంథానికి మూలమయ్యాయి. వారితో సుదీర్ఘ సంభాషణలు, వారు ఎక్కుపెట్టిన ప్రశ్నలు నాలో రేపిన అలజడి సంవత్సరాలపాటు సాగింది. నిరంతర అధ్యయనానికి మూలమైంది.

అధ్యయనం, అంతర్మథనం కలిసి యీ గ్రంథం ఆవిర్భవించింది. ఆధునికతని విమర్శించడానికి కారణం అది దు:ఖదాయకమైనదని కాదు. ఆధునికత వినసొంపైన ఆదర్శాలని మన ముందు వుంచింది. వాటి వెనుక తన దుర్మార్గాల్ని దాచేసుకుంది. అదీ అసలు సమస్య.

అమెరికా ఆధునికత తీసుకువచ్చిన అనేక ఆదర్శాల్ని పక్కన పెట్టి స్వేచ్ఛా పతాకాన్ని ఎగురవేసింది. స్వేచ్ఛ.. స్వేచ్ఛ.. స్వేచ్ఛ.. యీ అంతులేని స్వేచ్ఛ వెనుక అంతుపట్టని క్రౌర్యాన్ని మరుగుపరచింది.

యిలా తప్పించుకు తిరుగుతున్న వాస్తవాల్ని వేటాడడమే అమెరికనిజం గ్రంథం లక్ష్యం.

మొత్తంగా యీ ఆధునికత ప్రత్యేకించి అమెరికనిజం గతం కంటె చాలా ఆకర్షణీయమైనదని యెవరైనా వాదించవచ్చు. దాని విద్యుత్ మెరుపుల వెనుక దాగిన భయంకరమైన చీకటి మాత్రమే నిజం. దాన్ని పారదర్శకం చేయడమే అమెరికనిజం గ్రంథ లక్ష్యం.

యీ గ్రంథం ఆవిర్భావానికి కొందరు మిత్రులతో సంభాషణలు ఊతమిచ్చాయి. ఆ మిత్రులెవరూ ఆంగ్ల మానసపుత్రులు కాదు. పాశ్చాత్యం తీసుకువస్తున్న సాంకేతిక పదజాలంలో కూరుకుపోయిన వారు కాదు. అందువల్లనే వారితో కమ్యూనికేషన్ సాధ్యమైంది.

అమెరికనిజం భాషని అయోమయంగా మార్చి మనవైన సంభాషణలూ, స్వగతాలూ, స్మృతులూ లేకుండా చేసింది.

మంచి చెడులను పక్కనబెట్టి మనదైన భాష లేకుండా చేయడం ఆధునికత యొక్క ప్రత్యేక లక్షణం. ప్రధానంగా అమెరికనిజం లక్షణం. బుర్రల్నే ఆక్రమించడంవల్ల మనదైన ఆలోచన, భాష, నుడికారం లేకుండాపోయాయి.

తప్పిపోయిన భాషని తరిగి కనుగొనడమే ప్రధానంగా యీ గ్రంథ లక్ష్యం.

స్వచ్ఛంద మరణం

అమెరికా అన్నది వొక స్థలం కాదు. అది సర్వవ్యాప్తమైన భావజాలం. దానినుంచి ఎవరూ తప్పించుకోలేరు.

ప్రాచీన కాలంలో సముద్రయానం నిషిద్ధం. తమ జీవన విధానాన్ని పరాయిభావాలు అతలాకుతలం చేస్తాయని భావించారు ప్రాచీనులు. అందువల్ల సముద్రాన్ని దాటకూడదన్నారు. ప్రాచ్య దేశాలవారు ముఖ్యంగా చైనా, భారతదేశాల ప్రజలు యిట్టి నియమాలతో జీవించారు. స్వధర్మే నిధనం శ్రేయ: అన్నారు. జననీ జన్మభూమి అంటూ పలవరిస్తూ జీవించారు.

యిప్పుడు కూడా అటువంటి కఠోర నియమాలతో జీవించినా ఫలితం శూన్యం. ఎందుకంటే అమెరికన్ భావజాలం ఎక్కడో లేదు. నీ యింట్లోనే వుంది. నీ వంట్లో వుంది. అది స్థల కాల బద్ధం కాదు. సర్వ వ్యాప్తం. పరమాత్మయైన లేని స్థలమైనా వుండవచ్చు. కాని అమెరికన్ భావజాలం లేని స్థలం వుండదు.

గర్జించు అమెరికా గాండ్రించు అమెరికా అని గానం చెయ్యక తప్పదు. రష్యా యేది? అమెరికాలో కలిసిపోయింది. సహేంద్ర తక్షకాయ స్వాహా అన్నట్లు అమెరికా తనలో కలిపేసుకుంది.

మరి కమ్యూనిజం ఏది ఎక్కడ కమ్యూనిజం యూరోపియన్ వలసవాద భావజాలం నుంచి పుట్టింది. తొండ ముదిరి ఊసరవెల్లి యైనట్లు యూరోపియన్ ఐడియాలజీ ముదిరి అమెరికా పుట్టింది. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే

యూరోపియన్ ఆధునిక విలువలు ఒకేఒక మార్కెట్ స్వేచ్ఛలో సంగమించాయి. స్వేచ్ఛ.. స్వేచ్ఛ.. స్వేచ్ఛ.. మరొకటేదీ లేదు.

స్వేచ్ఛా రాక్షసి చివరికి అన్నిటినీ మింగేసింది. వ్యక్తి స్వేచ్ఛ అంటూ ఏది లేదు. వ్యక్తిని కూడా మార్కెట్ మింగేసింది.

మార్కెట్ డిజైనింగ్ తప్ప మరేదీ లేదు. రకరకాల వస్తువుల్ని డిజైన్ చేసి, యంత్రాల ద్వారా సృష్టించి మార్కెట్ లోకి వదులుతుంది మార్కెట్. మనుషులు కూడా (వైద్య శాస్త్రం జన్యుశాస్త్రాల ద్వారా) డిజైన్ చేయబడ్డారు. తయారు చేయబడ్డారు. వారి జన్యువులు పేటెంట్ చేయబడ్డాయి.

మరి దీనికంతటికీ కర్త ఎవరు? మార్కెట్టే. కర్త కర్మ క్రియ కూడా మార్కెట్టే.

మార్కెట్టు యంత్ర నాగరికతని సృష్టించిందా యంత్ర నాగరికత మార్కెట్టుని సృష్టించిందా అనే ప్రశ్నలు, చెట్టు ముందా విత్తు ముందా అని అడగడం లాంటివే. యింతకీ రెండు ఒకటే.

మరి మనిషి ఎక్కడ మానవుడా మానవుడా అని మహాకవులు గొంతెత్తి కీర్తించిన మానవుడు ఎక్కడ?

మానవుణ్ణి యూరప్ సృష్టించింది. యూరప్ భావజాలంతో పాటే మానవుడూ అంతరించాడు.

యూరప్ భావజాలపు తార్కిక పర్యవసానం అమెరికా. అమెరికా మానవుణ్ణి హతమార్చింది.

స్వేచ్ఛకి జన్మనిచ్చింది.

దేవుడు సరే... మానవుడూ మరణించాడు

దేవుడు మరణించాడు అన్నాడు నీషే అనే జర్మన్ తత్వవేత్త. క్రైస్తవం దేవుడికి జన్మనిచ్చింది. దేవుడికి ప్రతిరూపంగా మనిషి వచ్చాడు. దీన్నే విలోమంగా చెప్పాలంటే మనిషికి ప్రతిరూపంగా దేవుడు జన్మించాడు. ప్రాచ్యతత్వంలో దేవుడూ లేడు మనిషీ లేడు. ప్రకృతి మాత్రమే వుంది.

మనిషి కొసమే అతని ఆకలిని వాంఛలనీ తీర్చడానికే ప్రకృతి వుంది అంటుంది క్రైస్తవం. అందుకే ప్రకృతిపై మనిషి విజయపతాకం ఎగరవేశాడు. ప్రకృతినే మార్కెట్టు సరుకుగా మార్చాడు. ఈ విజయాన్ని మార్క్స గొప్పగా కీర్తించాడు.

ఐతే విజేత మరణించాడు. మనిషి మరణించాడు. మనిషి సృష్టించిన మార్కెట్టే అతన్ని మింగేసింది. మనిషి సమాధిపై మార్కెట్టు విజయపతాకాన్ని ఎగరవేసింది. స్వేచ్ఛావిపణి విశ్వవిజేత.

యిప్పుడు దేవుడూ లేడు... మనిషీ లేడు.

యీ పరిణామాన్ని చూసి యూరప్ సృష్టించిన విలువలు కూడా మృగ్యమౌతున్నాయని గగ్గోలు పెడ్తున్నారు కమ్యూనిస్టులు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే యూరోపియన్ మానవ విలువలే నశించాయంటున్నారు. మార్క్స పలవరించింది ఆ విలువలకోసమే నంటున్నారు.

ఏకచ్ఛత్రాధిపత్యం వహిస్తున్న అమెరికా ఏ విలువల్నీ సృష్టించలేదంటున్నారు. పైగా అన్ని మానవ విలువల్నీ ధ్వంసం

End of Preview.

Rest of the book can be read @

http://kinige.com/kbook.php?id=1520

* * *